


కొంచం దీర్ఘంగా ఆలోచిస్తే, మనం ప్రపంచంలోని ఆసాంతం 'ఏడుపు' నీ మూడు విభాగాల్లో విభజించవచ్చు. ఇందులో 'తెలిసిన ఏడుపు' కొంత, 'తెలియని ఏడుపు' కొంత, 'తెలిసీ తెలియని ఏడుపు' కొంత—

ఈ మూడు విభాగాలు కలిస్తేనేకాని, మనకు ఏడుపుయొక్క సంపూర్ణ స్వరూపం, విస్పష్టంగా దృగ్గోచరంకాదు.

మొదట 'తెలిసిన ఏడుపు'ని గూర్చి కొద్దిగా వివరిస్తాను.

ఈరోజు కృష్ణదేవరా యాంధ్రభాషా నిలయంలో, ఏదో ఫలానిమనిషి ఫలాని విషయాన్ని గూర్చి మాట్లాడుతున్నాడని మనకు తెలుస్తుందనుకోండి. ఈ విషయాన్ని మనం, కరపత్రాన్నిబట్టి తెలుసుకోవచ్చు. లేక స్నేహితుడివల్లనో లేక పరిచయస్థుడివల్లనో, తెలుసుకోవడం సంభవింపవచ్చు. మన మేవిధంగా తెలుసుకున్నదీ యిక్కడ అప్రస్తుతం. పోనీ మన మీవిషయాన్ని మనస్నేహితుడివల్లనే తెలుసుకున్నామనుకుందాం. అప్పుడు 'తెలిసిన ఏడుపు' ఈ విధంగా ప్రారంభమవుతుంది. మాట వరుసకి, ఈఫలానామనిషి 'రామారావు'అనీ, ఆ ఫలానా విషయం 'స్త్రీలపాటలు' అని అనుకుందాం—

'అరే! ఈరోజు రామారావు స్త్రీలపాటల్ని గూర్చి మాట్లాడుతున్నాడురా—'

చప్పున 'రామారావు ఎవరురా' అని మనం ప్రశ్నిస్తాము—

రామారావు మనతో రోజూ కలుస్తూనే వుంటాడు. మన స్నేహితబృందంలో యితను చాలా ముఖ్యుడుకూడా అయివుంటాడు. కాని మనకు తెలిసిన రామారావే మాట్లాడుతున్నాడని అనుకోవడానికి, మనకు ధైర్యంచాలదు. ధైర్యంచాలినా, చూస్తూచూస్తూ మన రామారావుకే, అంత గొప్పదనం ఆపాదించడంకూడా మనకు యిష్టముండదు. అతను నిల్చున్నపాటున పైకిరావడం మనకు గిట్టదు. మనమో సరే, అతనూ, ఒక మెట్టుకూడా జీవిత సోపానంలో పైకి ఎగబాకకండా వుండడం, మనకు పరమయిష్టం. మన ఇష్టాన్ని అమాంతంగా అయిష్టంగా ఎల్లా మార్చుకుంటాము? అందుకే ఈ ఏడుపు అంతానూ?

'అల్లా అడుగుతావేమిరా, మన రామారావే!'

ఈవాక్యం వినడంతోనే, మనకు గొప్ప షాక్ తగులుతుంది. ఈ షాక్‌నుండి కోలుకోకముందే, 'వాడిమొహం, వాడికేమివచ్చురా' అని తేల్చేస్తాము, పైగా అతను కాస్తో, కూస్తో డొక్కశుద్ధి గలవాడూ, తెలివికలవాడని తెలిసికూడా.

సరే మనం ఏదోవిధంగా, మన పక్కనున్న స్నేహితుడు మనని బలవంతపెట్టి లాక్కొచ్చాడనే నెపంపైన, ఉపన్యాస సభకికూడా వెడుతాము. ఉపన్యాసం యింకా ప్రారంభం కాలేదనుకోండి. ఇంతలోకే, మనకు రామారావే కంటబడుతాడు.

'ఓహో! ఈరోజు ఏదో ఉపన్యాసమిస్తున్నట్టున్నావే' అని మనం అక్కసు కొద్దీ అతన్ని పరామర్శిస్తాము. ఇంతేకాక, ఉపన్యాసమివ్వడం, అంత ఘనకార్యంకాదనీ, అందుకోసమే మనం ఇవ్వడం మానుకున్నామనీ ధ్వనిప్రధానంగా పైవాక్యాన్ని ఉచ్చరిస్తాము. ఇంతకీ మనని ఉపన్యాస మివ్వమని ఎవ్వరూ అడగరు—అడిగినా, మనకు ఉపన్యసించే శక్తికూడా వుండదు—మీదు మిక్కిలి మనం—రామారావులో ఏదో ఉపన్యసించే, ఒక ప్రత్యేక శక్తి ఉందనికూడా, హృదయాంతరాళంలో సంపూర్ణంగా అంగీకరిస్తూ—ఈ విధంగా మాట్లాడుతాము.

కొంతసేపటికి, రామారావు ఉపన్యాసమివ్వడం అయిపోతుంది. ఉపన్యాసానంతరం, మన ఈర్ష్య కొద్దీ, అతనితో మాట్లాడడమే మానుకుని, చప్పున భాషానిలయంనుండి బైటపడుతాము - ఒక్కొకసారి, మధ్య ఉపన్యాసంనుండే లేచిపోవడంకూడా కద్దు—ఉపన్యాసానంతరం ఖర్మంచాలక అతన్ని చూడటం తటస్థిస్తే—

---

రచన: భాస్కరభట్ల కృష్ణారావు

# మీరైతే ఇలా



# జరుగనివ్వరు!

అనవసరంగా ఏదైనా కొన్నప్పుడల్లా జరిగేదిమాత్రం ఇదే. చాలా వస్తువుల ఖరీదులు అపరిమితంగాను అసామాన్యంగాను అధికంగా ఉన్నవి. మీకు నిజంగా అత్యావసరం కాని వస్తువులు కొన్నప్పుడల్లా మీరు డబ్బు పోగొట్టుకున్నవారవుతున్నారు. వివేకంతో ప్రవర్తించండి. తప్పని సరియైతేనేగాని కొనకండి. ఈ యుద్ధకాలపు ధరలిచ్చి కొంటే డబ్బు దండుగేకాని కిట్టుబాటు కాదు. ఆభరణాలుగాని భూములుగాని ఇళ్ళుగాని తయారైన వస్తువులుగాని ఏవికొన్నా మీకు ధనం నష్టమే అవుతుంది. వీటి ధరలు నిలకడగలవి కాజాలవు. పొరపాటు పడకండి. ఇప్పుడు ధరలు తగ్గుదలలో ఉన్నవిగాని హెచ్చుదలలో లేవు.

ఈ క్రింది వాటిలో మీరు డబ్బు వేస్తే అది భద్రంగాను లాభకరంగాను ఉంటుంది.

- ★ ఇన్సూరెన్సు (భీమా).
- ★ సహకారసంఘాలు,
- ★ సేవింగ్సుబ్యాంకు,
- ★ తపాలాఫీసు సేవింగ్సుబ్యాంకు,
- ★ ప్రభుత్వఋణాలు,
- ★ దేశీయ సేవింగ్సు సర్టిఫికెట్లున్నూ.

భద్రమైన పెట్టుబడి మీద వచ్చేవడ్డీ మొదలైన ఆదాయం తక్కువైతే కావచ్చును. కాని, అసలు డబ్బు **సురక్షితంగా** ఉంటుంది — యుద్ధకాలంలో ముఖ్యంగా కావలసినది ఇదేగదా!

# వీలైనంత ఎక్కువగా కూడిక చెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1112 TG.

'బాగానే వుందోయి, నీ ఉపన్యాసం' అంటూ ము-మనిషి నేదో గొప్పగా ఓదారుస్తున్నట్లు— అతని ఉపన్యాసం నిజంగా బాగానే వుందని మనకు గట్టిగా తెలిసికూడా!

ఉపన్యాససభ తరువాత, మిత్రులతో కలిసి వెడుతూ—

'వీడిమొహం, తిని కూర్చోలేక, వీడు ఉపన్యాసమివ్వడ మేమిటోయి!' అంటాము. మన మిత్రులు మనకు తగ్గవాళ్ళే అయివుంటారు కనక, వీళ్లందరూ 'హఁ' 'హఁ' 'హఁ' 'హఁ' అని రామారావుని అవహేళనచేస్తారు. ఈమాత్రం అవహేళనతో మన అంతరాత్మ సంతృప్తి చెందదు. ఉత్తర క్షణంలోనే మళ్ళీ మనం అందుకుంటాము—

'వీడిమొహం, ఒక్క పాయింటు అయినా "క్లియర్"గా చెప్పాడా? అయినా వీడినని ఏమి లాభంలే, అసలు ఈ అప్రాచ్యుడితో ఉపన్యాసం పెట్టించినవాళ్లని అనాలి కాని—'

ఇదే ఉపన్యాసకుడు ఏ బయిటినించో-ముఖ్యంగా మన రాష్ట్రానికి చెందినవాడు కాక-ఏ దూర దేశంనించో వూడిపడితే—

'మనవాళ్లందరూ, ఒట్టి వాజమ్మలోయి, చూడు ఆ విదేశస్థుడు ఎంత చక్కగా మాట్లాడాడో' అని బైటినుండి వూడిపడిన వ్యక్తినిచూచి, సగర్వంగా చెప్పుకుంటాము-పైగా అతను బాగా మాట్లాడలేదని తెలిసికూడా. ఎందుకంటారా? మనం సృష్టించుకున్న మనవాళ్ళ అప్రయోజకత్వాన్ని చూసి విచారపడటానికీ, ఏడ్వడానికీ, గొప్ప అవకాశం లభించడం మూలాన—.

దీనినే, నేను "తెలిసిన ఏడుపు" అంటాను.

మనవాళ్ళలో ఒకడు పైకిరావడంచూసి, ఈ ఒకడు ప్రయోజకుడని తెలిసికూడా, మనం సంతోషించడానికి బదులు ఏడ్వడం నేర్చుకున్నాము. ఈ ఏడుపు ముఖ్యంగా మన ఆంధ్రుల్లో ఎక్కువగా వున్నట్టు కనపడుతుంది.

ఈ "తెలిసిన ఏడుపు" జాతికి అరిష్టదాయకం.

మన పొరుగునవున్న పెద్దమనిషి, ఒక మేడ కట్టడం, ఒక కారు కొనడం, పెళ్ళిచేసుకోవడం, పెద్ద ఉద్యోగం సంపాదించడం వీటన్నిటికీ అతను అర్హుడని తెలిసికూడా మనం బొత్తిగా సహించము.


ఆరోగ్యజీవనము
మీ అందుబాటులోనే వుంది
మనం ప్రకృతికి దూరమౌతున్నాము
అటులనే ఆరోగ్యానికినీ
కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షవంతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడుకోవాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది.
"లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.
సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు
లోధ్ర
కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.
తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.

ఈ అసహాయతన్నే మనం, మన ఏడుపుద్వారా బైట పెట్టుకుంటాము.

*

పిల్లలూ, స్త్రీలూ, కవులూ, పిచ్చివాళ్ళూ, వీళ్లందరి ఏడుపూ, రెండవరకపు ఏడుపులో చేరుతుంది. పసిపాపలు ఎందుకు ఏడుస్తారో, వాళ్లని అడిగి చూడండి? వాళ్ళ ఏడుపుకి కారణం, వాళ్ళకే తెలియదు. ఇష్టమొచ్చినప్పుడల్లా ఏడ్వడం—వీళ్లకు తెలిసేదల్లా, ఇంతే—ఇదేవిధంగా పిచ్చివాళ్లుకూడా పసిపిల్లలకుమల్లే అకారణంగా ఏడుస్తారు. పై ఉభయ తెగల ఏడుపు అతి సహజం కనక, ఈ ఏడుపుని చూచి మనం భరించలేము. పసిపిల్లలైతే బిస్కట్టులిచ్చో, ఆటవస్తువులిచ్చో వీరి ఏడుపుని మానిపిస్తాము. పసిపిల్లల ఏడుపుచూస్తే, ఎందుకో మన హృదయాల్లో, అమాంతంగా జాలి పుట్టుకొస్తుంది. ఇక స్త్రీల ఏడుపునిగూర్చి విచారిద్దాము.

వీళ్ళు సృష్ట్యాదినుండీ ఏడుస్తూనేవున్నారు— ఊఁ, అంటే ఏడుపు. ఆఁ, అంటే ఏడుపు-కళ్ళు ఉట్టుట్టిగానే అకారణంగా అమాతంగా ఏడ్చేస్తారు. వీళ్లు తమ ఏడుపుని కొన్ని సమయాల్లో, ఒక అస్త్రంగాకూడా ఉపయోగించుకోవడంకద్దు. ఈ అస్త్రం ముఖ్యంగా దయామయులూ, కరుణార్ద్ర హృదయులపైన ఎక్కువగా పనిచేస్తుంది. కొద్దిగా జాలిపడితే (అందులో ముఖ్యంగా పురుషులు) వీరియేడుపు మరీ ఎక్కువవుతుంది. జాలిపడటం మానుకుని చూచీ చూడనట్టు నటిస్తే, సరి అయిన ఆదరణలేక వీరియేడుపు, తనంతటదే మటుమాయమవుతుంది. ఈ రహస్యం కనిపెట్టే కొందరు పురుషులు, స్త్రీ ఏడుపుని బొత్తిగా లక్ష్యం చేయరు.

'కలకంఠి కన్నీరొలికిన, సిరియింటనుండనొల్లదు. సుమతీ' అన్న ఉపదేశాలు, వీరిపైన ఏమాత్రం కూడా పనిచేయవు. అందుకోసమే వీరి ఏడుపు మనలో కించితు అయినా జాలికలిగించదు. పైగా స్త్రీలు సౌందర్యవతులైతే, వీరి ఏడుపు కొన్నిసమయాల్లో, భలే అందంగావుంటుంది. ఆంధ్రుల్లో సౌందర్యమే అరుదు కనుక, ఈ విషయం మనకు ఎక్కువగా అనుభవైకవేద్యం కామోసని నా భయం!

స్త్రీల ఏడుపుల్లో, యేదో అపూర్వాకర్షణ వుండబట్టే, కవులుకూడా ఈ ఏడుపుకి ముగ్ధులై, వీరి ఏడుపుని రకరకాలుగా అభివర్ణించారు మచ్చుకి-

'వేదన నెపంబిడి ఏడ్చె కలస్వనంబుతో' అని అంటాడు అల్లసానిపెద్దన, వరూధిని ఏడ్పునిగూర్చి-

ప్రతి పురుషుడికి, స్త్రీ ఎంత అనాకారిఅయినా నిండు యవ్వనంలో ఉన్నప్పుడు, ఆమె ఏడుపు ఎంతో ఆకర్షవంతంగా వుంటుంది. ఇంతేకాక, అదొక హాయినికూడా యిస్తుంది. జీవితం సుఖవంతంగా గడుపుకోవాలంటే స్త్రీని యేడిపించుకోవడం కూడా ఒకమార్గమే. ఈ రహస్యం తెలిసే భారతీయులు కల్పాంతాలనుండీ స్త్రీని యేడిపించుకునే తింటున్నారు.

ఈ రోజుల్లో కొందరు కవులుకూడా, ఎందుకేడుస్తున్నారో తెలియక, ఊరికే ఒకటే ఏడుపు ఏడ్వడం మొదలెట్టారు. ఇందులో ఒకకవి తన ఏడుపువల్ల మునిమాణిక్యం కాంతాన్నికూడా ఆకర్షించాడు.

'ఎవడండీ ఆకవి వూరికే ఏడుస్తానంటాడు' అంటుంది 'కాంతం.'

పైగా 'నన్ను మనసారగా ఏడ్వనీరు మీరు' అని వీళ్ళగోల.

ఇల్లాంటి కవుల ఏడ్పునికూడా, 'తెలియని ఏడుపు'లో చేర్చొచ్చు—సంస్కృత భూయిష్టమైన లలితపదాలతో, ఎంతో చక్కగా ముద్దుగా ఏడుస్తారు ఈ కవులు—'అప్రాప్త మనోహరి' కోసం, 'హృదయేశ్వరి' కోసం వెదకి వేసారి వెర్రివాళ్లయి.

'ఇది ముగియబోని ఏయర్థమెరుగరాని
వేసటేలేని వెర్రి యన్వేషణమ్ము' అని తెలిసి కూడా, తమ జీవితాల్ని దుఃఖభూయిష్టం చేసుకుంటారు.

*

మూడవరకం ఏడుపు 'తెలిసీ తెలియని ఏడుపు'- ఈ 'తెలిసీ, తెలియక' ఏడ్చేవాళ్ళతో బహుకష్టం వీళ్లు ఒకరుచెబితే వినరు. తమంతటతమకు తోచదు. ముఖ్యంగా మిడిమిడి జ్ఞానంకలవాళ్లు, ఈ మూడవతెగలో చేరుతారు.

ఈ 'తెలిసీ, తెలియని ఏడుపు'కి మా నారాయణని, ఒక ఉదాహరణంగా తీసుకోవచ్చు. మా నారాయణకి షుమారు 17 సంవత్సరాలు వుంటాయి.

చదువుకోవడంవలన ఏమి లాభముంటుందో (కొద్దిగా తెలిసినా) వాడికివి స్పష్టంగా తెలియదు. విద్యవలన కలిగే లాభాల్నిగూర్చి ఉపన్యసిస్తే, అన్నీ తనకు తెలిసినట్టే నటిస్తాడు. చివరకి 'చదువుకోరా' అని చెబితే మాత్రం వినడు. వాడిదంతా అదొక 'తెలిసీ, తెలియని ఏడుపు.' ఈ 'తెలిసీ, తెలియని ఏడుపు'కు ఫలితంగా, వీడు గత సంవత్సరం ఫైలై తిరిగి ఈ సంవత్సరంకూడా మళ్ళీ అదే క్లాసులో చదువుతున్నాడు.

దీన్నే నేను 'తెలిసీ, తెలియని ఏడుపు'అంటాను.